విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 06,ఆగస్టు 2023

7 న ఛలో విజయవాడకు రైతులు ధర్నాకు తరలిరండి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు

విశాలాంధ్ర - గుంతకల్లు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅథితులు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు,రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పి,రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ...జిల్లా రైతులు వ్యవసాయం సాగు చేయాలంటే అష్ట కష్టాలు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జై జవాన్, జై కిసాన్, అనే నినాదాన్ని పక్కన పెట్టడం జరిగింది జవాన్ లు దేశాన్ని కాపాడటంలో ముందుంటే దేశానికి అన్నం పెట్టే రైతులు ఎన్ని కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా వ్యవసాయన్ని నమ్ముకుని జీవనం కొనసాగిస్తూ రైతులు కడుపు మార్చుకుంటూ దేశానికి అహారముఅందిస్తున్నారు. అటువంటి వారిని విస్మరించడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగదన్నారు. రైతులు తీసుకున్న అప్పులన్నీ మాఫీ చేయాలని, తిరిగి వారికి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. రైతులకు సాగు సాయం కింద ఎకరాకు 10వేలు ఇవ్వాలన్నారు, పంట పెట్టినష్టపోయిన ప్రతిరైతుకు పంటల బీమా పంటనష్టపరిహారం అందించాలన్నారు.50 సంవత్సరాల నుండి ప్రతి రైతుకు ,నెలకు10,000 పెన్షన్ ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. బిందు, తుంపెర సేద్యపరి కరాలు విత్తనాలు ఏరువులు 90శాతము సబ్సిడీ తో ఇవ్వాలన్నారు.ధరల స్థిరికరణ నీది 3000 కోట్లు కేటాయించాలన్నారు. ప్రకృతి విపత్తుల నిధి సాయం కింద 4000 కోట్లు కేటాయించాలన్నారు. వ్యవసాయపనులకు ఉపాధీ పనులు అనుసంధానం చేయాలన్నారు.అనేకమైన డిమాండ్లతో విజయవాడ కేంద్రంలో ఈ నెల 7 న ధర్నా చౌక్ యందు ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలురైతులు తరలి వచ్చి మహాదర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాము రాయల్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ,జనసేవ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి పీసీ కుల్లాయప్ప, గురుస్వామి ,రామంజి, నాగేంద్ర, చిన్న రామంజి, ఉదయ్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో కాలువ పూడిక తీసిన రైతులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం విడప నకల్లు మండలంలో హెచ్.ఎల్.సి తొమ్మిదవ డిస్ట్రిబ్యూటర్ కాలువల పూర్తిస్థాయి పూడికతోనూ కంపచ్చట్లతోను నిండిపోయింది.నీటిపారుదలకు అడ్డంకిగా మారడంతో జి.మల్లాపురం,పాల్తూరు, కలవల్లి తిప్ప, హావలిగి గ్రామానికి చెందిన రైతులు సొంత నిధులతో కాలువలో పేరకుపోయిన పూడికను కంప చెట్లను తొలగించి పొలాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనిని రైతులే సొంత నిధులతో యంత్రాలు ద్వారా చేసుకుంటున్నారు. కాలువలకు నీటిని విడుదల చేసే ముందు కాలువలో పేరుకుపోయిన పూ డికను కంపచెట్లను తొలగించి రైతులు యొక్క పొలాలకు సాగునీరు అందే విధంగా గతంలో ప్రభుత్వాలు పనులు చేయించేవారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా కాలువలలో పూడిక పేరుకుపోయిన కంపచెట్లు పెద్ద ఎత్తున అడ్డంకిగా ఏర్పడిన వాటిని తొలగించకపోవడంతో అరకొర నీరు కూడా పొలాలకు రాకపోవడంతో రైతులు అందరూ ఐక్యంగా కాలువలో పేరుకుపోయిన పూడికను తీసివేసి నీరు పొలాలు అందే విధంగా కష్టపడుతున్నారు. రైతుల పట్ల, కాలువల యొక్క ఆధునీకరణ పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీనిని బట్టి అర్థమవుతుంది.

ఇళ్ల స్థలాలకై కొనసాగుతున్న దీక్షలు

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పొలం

సర్వేనెంబర్ 11లో గల 8 ఎకరాల 80 సెంట్లు పొలములో కూడేరు అరవకూరు,పొట్టి చెరువు, బ్రాహ్మణపల్లి, కమ్మూరు తదితర గ్రామాల ఇల్లు లేని నిరుపేదలు ఇళ్ల స్థలాల కొరకై ఆందోళన కొనసాగిస్తున్నారు. శనివారం లబ్ధిదారులతో కలిసి సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏడు రోజులుగా వీటిపై పోరాటం చేస్తున్నామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు రమణ, మండల సహాయ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి కాసిం పీరా, కమ్మూరు శాఖా కార్యదర్శి కాసిం, నాయకులు భీమన్న, ధనరాజ్ పాల్గొన్నారు.

108 లోనే ప్రసవం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని కదలూరు గ్రామానికి

చెందిన లక్ష్మికి శనివారం ఉదయం పురిటీ నొప్పులు రావడంతో బంధువులు వెంటనే 108కు సమాచారం అందించారు. దీంతో 108అక్కడికి చేరుకుని లక్ష్మిని వాహనంలో ఎక్కించుకుని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రకి తరలిస్తుండగా లక్ష్మి చదం గేటు వద్ద 108లోనే ప్రసవించింది. దీంతో లక్ష్మికి మగపిల్లవాడు జన్మించాడు. వెంటనే సహకరించిన 108సిబ్బందికి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ రేఖ, ఈఎంటి ఉమేష్, పైలట్ ఆంజినేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో

అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శాంతి ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచు ముక్కన్న చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు,బాలింతలకుఅందజేశారు.అనంతరం గర్భిణులకు,బాలింతలకు కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మురికి కాలువలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని 15 వార్డు తిలక్ నగర్ కాలనీలో శనివారం ఉదయం మురికి కాలువల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గుడ్ ఫిటింగ్ ఆంజనేయులు వార్డు సమస్యలపై చర్చించారు. వార్డులో ఉన్నటువంటి సమస్యలను దగ్గరుండి కమిషనర్ కి చూపించారు. అదేవిధంగా మరుగుదొడ్ల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం భగత్ సింగ్ స్కూల్ లో నాడు నేడు పనులను,అదేవిదంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక వస్తువులను పరిశీలించారు. అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసే అక్కడున్న సమస్యలను తెలుసుకున్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - జె ఎన్ టి యుఏ: భారత ప్రభుత్వ సంస్థ సీఐ పి ఈ టి విజయవాడ ఎం ఎస్ ఎం ఈ, ఎన్ ఎస్ ఐ సి వారి సంయుక్త సౌజన్యంతో 30 మంది ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, ఉచిత శిక్షణను ఇవ్వనున్నట్లు జాయింట్ డైరెక్టర్ డా. శేఖర్ పేర్కొన్నారు. నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ తో మెషీన్ ఆపరేటర్ - ప్లాస్టిక్స్ ప్రాసెస్సింగ్" అనే నైపుణ్యాభివృద్ధి శిక్షణను 6 నెలల పాటు శిక్షణ, అనంతరం వారికి సర్టిఫికెట్ తో పాటు అనంతపురం, హైదరాబాద్, బెంగుళూరు, హెూసూర్, చెన్నై ప్రాంతాలలో ప్రముఖ ప్లాస్టిక్స్ , అనుబంధ సంస్థలలో ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు, ఈ ప్రోగ్రాం ద్వారా వ్యవస్థాపకులుగా కూడా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని జాయింట్ డైరెక్టర్ వివరించారు. శిక్షాణాకాలం లో ఉచిత భోజన, వసతి సదుపాయాలను సీఐ పి ఈ టి అందిస్తామన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి 18 కనీస వయస్సు ఎస్సీ ,ఎస్టీ నిరుద్యోగ యువత ఒరిజినల్ విద్యార్హత, కులము, ఆదాయ ధృవపత్రాలు, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ కాపీలు మరియు 4 పాస్పోర్ట్ సైజు ఫోటోలతో సీపెట్ కార్యాలయంలో నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ప్రతినిధి అర్.శ్రీను 6300147965 నెంబర్లో సంప్రదించి దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను, సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

మురడి అంజనన్నను దర్శించుకున్న సిఐ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన మురడి ఆంజినేయస్వామి దేవాలయాన్ని గతంలో రాయదుర్గం రూరల్ సీఐగా విధులు నిర్వహించిన రాజ తన కుటుంబంతో సహా స్వామివారిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు సీఐ రాజును ఘనంగా తస్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సిపి నాయకులు పద్మనాభరెడ్డి, మురడిమోహన్‌రెడ్డి, బెళుగుప్ప ఈశ్వర్‌రెడ్డి, వన్నూరు మహేష్‌బాబు, ధనుంజయ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ వైద్య విద్య లో అనంతకు మొదటి గోల్డ్ మెడల్

- బయో కెమిస్ట్రీలో డాక్టర్ సాదియా సంజీర్ కు గోల్డ్ మెడల్
- స్టేట్ టాపర్ డాక్టర్ సాదియా సంజీర్
- అనంత వైద్య కళాశాలకే గర్వకారణం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : అనంత ప్రభుత్వ వైద్య కళాశాలలో మొట్టమొదటి బయో కెమిస్ట్రీ పీజీ డాక్టర్ సాదియా సంజీర్ కు రాష్ట్రంలోనే ఆ విభాగంలో అత్యధిక మార్కులు సంపాదించినందుకుగాను గోల్డ్ మెడల్ విత్ డిస్టింక్షన్ అవార్డును పొందారు. ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ బయో కెమిస్ట్రీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ దుర్గ మార్గ నిర్దేశకత్వంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తి చేసి 75 శాతం పైగా మార్కులతో డిస్టెన్షన్ సంపాదించి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. బయో కెమిస్ట్రీలో మొట్టమొదటి పీజీ విద్యార్థి ఇలాంటి ఘనత సాధించడం కళాశాలకు గర్వకారణమని, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల్లో యూనివర్సిటీ స్థాయిలో ఇదే మొదటి బంగారు పతకం అని, ఇది మరింతమంది యువ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని, డాక్టర్ సాదియా సంజీర్ కు మిఠాయి తినిపించి ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. బయో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ దుర్గ మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణతో, నిబద్ధతతో, కష్టపడి చదివి 700 మార్కులకు గాను 526 మార్కులు సంపాదించడం రాష్ట్ర స్థాయిలోనే రికార్డును, ఇలాంటి ఘనత సాధించడానికి మా విభాగపు ప్రొఫెసర్లు అందరూ చక్కటి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌లు ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ బి.ఆర్ శ్యాంప్రసాద్, జీవరసాయన శాస్త్ర ప్రధాన విభాగ అధిపతి డాక్టర్ దుర్గ, రేవతి, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ హవీలా, డాక్టర్ శిరీష, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సంధ్య, డాక్టర్ విద్యాసాగర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు డాక్టర్అమూల్య,డాక్టర్ స్రవంతి అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తిలో మంచినీటి సరఫరా చేసేంతవరకు పోరాటం

- గుత్తి పట్టణం బంద్ కి ప్రజలు సిద్ధం కండి
- గుత్తి పట్టణ ప్రజలపై ఎమ్మెల్యేకి గౌరవం అభిమానం లేదు
- గుత్తి పట్టణ ప్రజలపై కనికరం లేని ఎమ్మెల్యే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-గుంతకల్లు : గుత్తి పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే మంచినీటి సరఫరా చేయడంలో విఫలం పట్టణ ప్రజలు గొంతెమ్మ కోరికలు కోరలేదు దాహార్తిని తీర్చమని అడిగినా పట్టించుకోలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ విమర్శించారు. శనివారం గుత్తి పట్టణంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డి.జగదీష్ మాట్లాడుతూ... గుత్తి పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే మంచినీటి సరఫరా కూడా చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. పట్టణ ప్రజలు గొంతెమ్మ కోరికలు కూరలేదని నీటి దాహార్తిని తీర్చాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలు నీటి సమస్య తీర్చండి మహా ప్రభో అని అడుగుతుంటే దాహార్తిని తీర్చడంలో కూడా ఎమ్మెల్యే రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు. స్థానికంగా ఎమ్మెల్యే, చైర్మన్లు ,మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.నీటి సమస్యపై అనేకసార్లు నిరసనలు, ధర్నాలు ,కలెక్టర్ కి వినతిలు అందజేసిన పట్టించుకునే నాధుడు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కి చైర్మన్ కి ప్రజలపై ఏమాత్రం గౌరవం అభిమానం లేదన్నారు. పట్టణ ప్రజలకు మంచినీటి సమస్యను తీర్చాలంటే ప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. గుత్తి పట్టణాన్ని బంద్ నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానం చేసుకున్నామన్నారు.గుత్తి పట్టణ అఖిలపక్ష ఆధ్వర్యంలో ఉద్యమం చేసేందుకు ప్రతి ఒక్కరు పాల్గొని ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. పామిడి మండలంలో ప్రజలు అయోమయంలో ఉన్నారని నగర పంచాయతీ నా గ్రామ పంచాయతీనా అనేది ప్రజలకు తెలియదన్నారు. మండలంలో టాక్సు కూడా కట్టించుకోవడంలేదని అన్నారు. నూతనంగా ఇంటి నిర్మించుకోవాలంటే టౌన్ ప్లానింగ్ అప్రూవల్ కూడా చేయలేని పరిస్థితి ఉందన్నారు. పామిడిలో రిజర్వ్ సైట్లలో ప్లాట్లు వేసి రిజిస్ట్రేషన్ చేసి విక్రయాలు చేస్తున్నారని అన్నారు. అయితే ఎమ్మెల్యే ఇటువంటి వాటిపై ఏ మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, టిడిపి నాయకులు బద్రి వలి, అబ్దుల్ జిలాని ,మాజీ ఎంపీపీ ఆముదల వెంకటరాముడు, జిలకర శ్రీనివాసులు, శ్రీకాంత్, సిపిఎం నాయకులు రామకృష్ణ ,మల్లీ, సిపిఐ నాయకులు దానియేలు, మాబు, నరసింహ, రామకృష్ణ, రాజు, మహ్మద ,మాబ్బి, ఏఐఎస్ఎఫ్ నాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభలో వైసీపీ అల్లరిమూకల ప్రవర్తన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది

విశాలాంధ్ర-గుంతకల్లు : పుంగనూరులో చంద్రబాబు బహిరంగ సభలో వైసిపి అల్లరి మూకలు రాళ్ల దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ విమర్శించారు. శనివారం గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్లో వామపక్షాల ఆధ్వర్యంలో సిపిఐ,సీపీఐ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం నాయకులు నిరసన చేపట్టారు..ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైయస్సార్ సిపి ప్రభుత్వం అని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా పుంగనూరు లో బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా వైయస్సార్సీపి అల్లరి మూకలు రాళ్ల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలన అరాచక పాలనగా తయారైందని విమర్శించారు. ఎక్కడ కూడా ప్రతిపక్షంలో ఉన్న నాయకులు, వామపక్షాల్లో ఉన్న నాయకులు గొంతు ఎత్తనీయకుండా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి రమేష్ ,సిపిఎం మండల కార్యదర్శి రామకృష్ణ ,సిపిఐ నాయకులు రాజు ,మాబు, మహ్మద, నరసింహయ్య ,సిపిఎం నాయకులు మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ నాయకులు చిన్న, ఏఐటీసీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ గుండాలను తరిమి కొడతాం

విశాలాంధ్ర-రాప్తాడు: చంద్రబాబు కనుసైగ చేస్తే.. నిమిషాల్లో ఇప్పుడు టీడీపీపై దాడులకు పాల్పడుతున్న వైసీపీ గుండాలను నిమిషాల్లో తరిమి కొడతామని మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరించారు. పుంగనూరులో జరిగిన ఘటనలపై నిరసన తెలిపేందుకు చెన్నేకొత్తపల్లి మండంలం నాగసముద్రం గేట్ వద్దకు సునీత, ఇతర టీడీపీ నాయకులు వెళ్తుండగా మరూర్ టోల్ గేట్ వద్ద వాహనాలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన సునీత టోల్ గేట్ వద్దనే జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి, సీఎం జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పోలీసులు వారిని అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేయగా.. వారు ఎంతకీ వెనక్కు తగ్గలేదు. ఈ సందర్భంగా పరిటాల సునీత పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తే.. రాళ్ల దాడి చేశారని.. అల్లరిమూకలను అడ్డుకోలేని పోలీసులు తాము శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళ్తుంటే అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి చంద్రబాబు భయపడరని, ఆయన శాంతియుతంగా ఉన్నారు కనుకనే మీ ఆటలు చెల్లుతున్నాయని, లేని పక్షంలో పరిస్థితి మరోలా ఉండేదన్నారు. చంద్రబాబు ఒక్కసారి కనుసైగ చేస్తే.. వైఎస్ఆర్ గూండాలు రోడ్ల మీద తిరగలేరన్నారు. మా ప్రాణాలు పోయినా సరే.. చంద్రబాబును రక్షించుకుంటామన్నారు. ఇప్పుడు దాడులకు పాల్పడుతున్న వారు భవిష్యత్ లో కచ్చితంగా మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భత్తుల కోదండరామిరెడ్డి రాష్ట్ర శిశు శాఖ సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్,జిల్లా ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వం కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేస్తానన్న హామీ మేరకు 10,017 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపేలా భర్తీ చేశారన్నారు. దాదాపు 23 సంవత్సరాలుగా పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులు కొంతమంది పెర్మనెంట్ కాకముందే చనిపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందులలో ఉన్న ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపే విధంగా చనిపోయిన వారి కుటుంబాల వివరాలు సేకరించి ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ విషయంపై స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి బాధ్యత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

భూకబ్జాదారుల నుండి భూములను కాపాడండి

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలో కబ్జాకు గురైన

భూములను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శనివారం ఎమ్మార్వో కార్యాలయంలో మండల తహసిల్దార్ శేషాద్రిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ మండలంలో అన్యాక్రాంతమైన భూములను కబ్జాకి గురైన భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని, అనంతవెంకట్ రెడ్డి కాలనీకి ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, కబ్జాదారుల నుండి ప్రజలను రక్షించాలని, కబ్జాకు గురైనటువంటి భూములను స్వాధీనం చేసుకొనీ అలాగే స్కంద అగ్రిగోల్డ్ వెంచర్లలో రీ సర్వే చేసి ప్రభుత్వ భూమిని వెలికి తీసి పేదలకు పంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పి సి సి డెలిగేట్ శివరాంపేట ఆంజనేయులు, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు చౌలసముద్రం శ్రీరాములు, ఎం అర్ పి ఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి మారెన్నా పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాలవ కు సన్మానం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో

సభ్యులు కాలవ శ్రీనివాసులకు శనివారం బొమ్మనహాళ్ టీడీపీ నాయకులు ఘన సన్మానం చేశారు. ఐ టి డి పి కమిటీలో ఎంపిక చేయడంపై బొమ్మనహాళ్ ఐటిడిపి మండల అధ్యక్షుడు కుమారస్వామి, కావలి రవిలు కాలవ శ్రీనివాసులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. వీరితోపాటు ఐ టీడీపీ నాయకులు రాయదుర్గం అధ్యక్షుడు మోహన్ రాజు, కె. శ్రావణ్ కుమార్, ఆర్. శ్రీనివాస్, ఏఎం. వన్నూరుస్వామి, ఎం. శంకర్, కావలి అమరేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: ఈనెల 7వ తేదీన చలో కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారము విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఉద్యోగం నిర్వహిస్తూ మృతి చెందిన కార్మికుల వారసులకు ఉద్యోగం కల్పించాలని, కార్మికులకు పంపిణీ చేయాల్సిన రక్షక కవచాలైన బూట్లు, చేతులకు గ్లౌజులు, సబ్బులు తదితర మున్సిపల్ కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నాము. కావున ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికుడు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరడమైనది. ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యదర్శి జుబేర్, ఓబయ్య, జిపి. ప్రసాద్ పారిశుద్ధ విభాగం కార్మికులు వనూరప్ప, నరసింహమూర్తి, హరికృష్ణ మహబూబ్ బాషా, శ్రీరాములు,శంకర్, సాయి కృష్ణ,నారాయణ, రాముడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలపై నిరసన

విశాలాంధ్ర-రాప్తాడు: రాయలసీమ పర్యటనలో భాగంగా మాజీ

సీఎం చంద్రబాబునాయుడు రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు పర్యటనకు వచ్చి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాను వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇందుకు నిరసనగా శనివారం రాప్తాడు మండల కేంద్రంలో ర్యాలీ చేసి నిరసన, ప్రదర్శన చేశారు. చంద్రబాబుతోపాటు టీడీపీ నాయకులపై మండిపడ్డారు. కార్యక్రమంలో రాప్తాడు వైసీపీ కన్వీనర్ జూటూరు శేఖర్ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో కీ ,శే బొబ్బ లక్ష్మీనారాయణ 25వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు .ఈ సందర్భంగా వృద్ధులు బొబ్బ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

జీ తెలుగులో ఫ్యామిలీ నెం.1 ప్రత్యేక షో

విశాలాంధ్ర-అనంతపురం : తెలుగు ప్రేక్షకులను అలరించేలా సరికొత్త కాన్సెప్ట్‌తో రియాలిటీ షోలను అందిస్తున్న జీ తెలుగు ఛానెల్ ఆదివారం మరింత వినోదాన్ని అందించడానికి సూపర్ క్వీన్, లేడీస్ అండ్ జెంటిల్మన్ వంటి షోలతో అలరించిన జీ తెలుగు ఈ వారం నుంచి మరో సరికొత్త షోతో మీ ముందుకు రానుందని ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న షో ఫ్యామిలీ నెం.1 అన్నారు. యాంకర్ రవి, రోహిణి హెూస్ట్ చేయనున్న ఈ షోలో ఎనిమిది సెలబ్రిటీ కుటుంబాలు పాల్గొననున్నాయన్నారు. ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించడానికి సిద్ధమైన ఫ్యామిలీ నెం.1 ఆగస్టు 6న ప్రారంభమై ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు జీ తెలుగులో ప్రసారం అవుతుందన్నారు. ఎనిమిది సెలబ్రిటీ ఫ్యామిలీస్ కలిసి కొన్ని ఛాలెంజింగ్ గేమ్స్‌లో తలపడనున్నాయని, అన్ని కుటుంబాలు ఆసక్తికరమైన పేర్లతో ఈ షోలో పోటీదారులుగా అలరించేందుకు సిద్ధమయ్యాయని చెప్పారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 06,ఆగస్టు 2023

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చేనేత దుస్తులు ధరించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: స్వాతంత్ర సాధనకు మొట్టమొదటి మెట్టు అయిన స్వదేశీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన చేనేతకు గౌరవం ఇచ్చేలా నిర్వహిస్తున్న చేనేత దినోత్సవం నాడు అందరూ తప్పనిసరిగా చేనేత దుస్తులను ధరించాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో 1905లో స్వాతంత్ర సమరం తీవ్రంగా జరిగే రోజులలో ఆగస్టు 7న విదేశీ దుస్తులను బహిష్కరించాలని స్వదేశీ దుస్తులను ధరించాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్రం రాజధానిలో ఈ ఉద్యమాన్ని చేపట్టారు. అప్పటినుంచి భారతీయులు రాట్నంపై వడిచే చేనేత దుస్తులను వేసుకోవడం, విదేశీ వస్తువుల బహిష్కరణ చేయడం జరిగిందని, స్వాతంత్ర్య సమరంలో ఇది ఒక ప్రధాన ఘట్టంగా భావించిన దరిమెల భారతదేశంలో ఆగస్టు 7న జాతీయచేనేత దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందని. భారత స్వాతంత్ర సమరంలో ప్రముఖ పాత్ర వహించిన ఈ విదేశీ దుస్తుల నిరాకరణ అత్యంత ప్రాధాన్యమైన భావించి ఇది ఒక ప్రత్యేక ఉద్యమంగా భావించాలన్నారు. ఆగస్టు 7న ఉద్యోగులు, కుటుంబంలో ఉండే సభ్యులు, కార్మికులు, రైతులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఈ జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని అందరూ తప్పనిసరిగా చేనేత దుస్తులు ధరించాలని కలెక్టర్ పై ప్రకటనలలో తెలిపారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మల కిష్టప్ప అరెస్టు

విశాలాంధ్ర-గోరంట్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అ రాష్ట్రంలో ప్రతిపక్షాలు గాని సాధారణ ప్రజలు కానీ స్వేచ్ఛగా సేంచరించే పరిస్థితి లేకుండా పాలన సాగిస్తున్నారని జగన్ పాలనకు రోజుల దగ్గర పడ్డాయని శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే నన్నే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు కూర్చోబెడతారా అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు మాజీ ఎంపీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప, చిత్తూరు జిల్లా పుంగనూరులో నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ మూకలు దాడి చేసిన సంఘటన నిరసనగా శాంతియుతంగా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపేందుకు మా ఎంపీ నిమ్మల కిష్టప్ప ప్రయత్నించడంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. గోరంట్ల మండల కేంద్రంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్నించిన నిమ్మల కిష్టప్పను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పై అధికారులు ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు నిమ్మల కిష్టప్ప ఇంటి వద్దకు చేరుకొని గృహనిర్బంధానికి సంబంధించిన నోటీసులు ఇచ్చేందుకు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే పెద్ద ఎత్తున నిమ్మల కిష్టప్ప ఇంటి వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులతో కలసి పట్టణం లోని ప్రధాన రహదారిగుండ గాంధీ విగ్రహం వద్దకు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ర్యాలీగా బయలుదేరిన సమయంలో పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద అడ్డగించి నిమ్మల కిష్టప్పను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో

కూర్చోబెట్టారు. అనంతరం ఆయనకు నోటీసులు జారీ చేసిన అనంతరం సొంత పూచికత్తు పై విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ పులేరు సుబ్రహ్మణ్యం, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, మాజీ ఎంపిటిసి అంపయ్య, నిమ్మల శ్రీధర్, నిమ్మల పనికుమార్, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, ఎల్ ఎన్ నారాయణస్వామి, పసుపులేటి శ్రీనివాసులు, కలిగేరి వెంకటరెడ్డి, రామాంజనేయరెడ్డి, గంగిరెడ్డి, జవులి కిష్టప్ప ,గౌనివారిపల్లి తిరుపాల్, తిప్పరాసుపల్లి రాజా,రంగనాయకులు,గౌరాపురం శ్రీనివాసులు ,చంద్రప్ప ,గాజుల చంద్ర,మండలపల్లి శంకర,గుంటిపల్లి నరసింహులు, మండలపల్లి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిటిసి వానబోలు జిలాన్,ముని పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం-డి కట్ట కింద పల్లి గ్రామానికి చెందిన సావిత్రమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి,బ్రెయిన్ సర్జరీ చేయించుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 3 లక్షల 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని సీఎం ఆదుకుంటాడని, దీర్ఘకాలిక వ్యాధులకు వ్యాధులకు గురైన వారిని కూడా నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆదర్శ పాఠశాలలో సిసి రోడ్డు పనులు

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలలో 4.50 లక్షల మండల గ్రాంట్ తొ సిసి రోడ్డు పనులు చురుకుగా సాగుతు న్నాయి. మండల కో ఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్ ఆధ్వర్యంలో సి సి రోడ్డు నిర్మాణానికి నేలను చదును చేశారు. 15 ఆర్థిక సంఘం నిధులతో 4 లక్షల 50 వేల తో మండల పరిషత్ నిధులను ఆదర్శ పాఠశాలలో సిసి రోడ్ పనులకు నిధులు కేటాయించారు. దీంతో పనులు ప్రారంభించారు. మరో రెండు రోజుల్లో సిమెంట్ రోడ్డు పనులు పూర్తి చేసి పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించనున్నట్లు కోఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్ తెలిపారు.

క్రీడా పోటీలలో విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట : ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

రూరల్ గర్ల్స్ అథ్లెటిక్ మీట్ 2023 క్రీడా పోటీలలో శనివారం ఎన్ పీ కుంట కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రత్యేక అధికారి సునీత కుమారి పేర్కొన్నారు. ఆర్డిటి సంస్థ నిర్వహించిన 100 మీటర్స్ పరుగు పందెం క్రీడా పోటీలలో పి.శరణ్య మొదటి బహుమతి సాధించగా, టీ జ్యోతి ద్వితీయ బహుమతి సాగించారు. 400 మీటర్ల పరుగు పందెం పోటీలలో ఎన్. లిఖిత ద్వితీయ బహుమతి సాధించారు. షాట్ పుట్ పోటీలలో ఇ. రుచిత ద్వితీయ బహుమతులు సాధించారు. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రత్యేక అధికారి సునీత కుమారి , పి ఈ టి అశ్విని,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

గర్భవతులకు బ్రెడ్లు, పాలు పంపిణీ

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో

శనివారం నాడు రోటరీ క్లబ్ వారు 50 మంది గర్భవతులకు, బాలింతలకు బ్రెడ్లు, పాలు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు జయ సింహా ఉపాధ్యక్షులు, నరేందర్ రెడ్డి,సభ్యులు శివయ్య మాట్లాడుతూ తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు సంతోషంగా ఉందన్నారు. తల్లి యొక్క పాలే బిడ్డకు శ్రేష్టమైనదని,రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతుందని తెలిపారు. అదేవిధంగా తల్లి, బిడ్డల పట్ల కూడా కుటుంబ సభ్యులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలన్నారు. సొంత వైద్యం పనికిరాదని, అనుకూలమైన ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రాలలో గాని, ప్రభుత్వ ఆసుపత్రి లలో గాని వైద్య చికిత్సలను పొందాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యులతో పాటు సిబ్బంది హరి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర -నల్లమాడ: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత

,ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తూ బదిలీ లు, పదోన్నతి ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏపిటీఎఫ్ అధ్యక్షుడు చెన్నుపాటి మంజుల , ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో దేవేంద్ర నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో దాదాపు ,55 వేలు మంది ఉపాధ్యాయులు బదిలీ లు, పదోన్నతి జరిగిందన్నారు. రిఅపోర్షన్ ద్వారా సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. వందలాది మంది హెడ్ మాస్టర్ లను రద్దు చేశారని ఆపాఠశాలలో ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించి లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ప్రధాన కార్యదర్శి భానుప్రసాద్,ఉపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, నరశింహులు,రవిశంకర్,ఆది,భయాన్న,రమేష్‌బాబు, పాల్గొన్నారు.

గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జాతీయ నులి పురుగుల దినోత్సవం ఆగస్ట్ పదవ తేదీ పురస్కరించుకొని ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ బాబు, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం పి హెచ్ ఓ శ్రీనివాసులు, ఎంఈఓ జయ భాస్కర్, సిడిపిఓ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జగదీష్ బాబు మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలువాడడం వల్ల పిల్లలకు అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అంగన్వాడి సూపర్ వైజర్స్ కార్యకర్తలు ఆయాలు, ఏఎన్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జూన్ నెలలో బదిలీలు/ప్రమోషన్ లు పొందిన ఉపాధ్యాయుల కు,ప్రధానోపాధ్యాయుల కు జూన్,జులై రెండు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని ధర్మవరం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట శనివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బి.కే.ముత్యాలప్ప మాట్లాడుతూ వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీ.ఓ.నెంబర్ 47 ద్వారా బదిలీ పొందిన రీ..అపోర్షన్మెంట్ ఉపాధ్యాయులు,ప్రధానో పాధ్యాయులు, ప్లస్2 పాఠశాలల్లో చేరిన వారు, ఎంఈఓ-2లు సుమారుగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 5 వేల మంది ఉన్నారని తెలిపారు.వీరికి గత రెండు నెలలు (జూన్ ,జులై) జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.బదిలీలు ద్వారా ఉత్పన్నమయ్యే జీతాల సమస్య తెలిసికూడా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం దారుణమని, ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు.జీతాలు లేక అప్పులు తెచ్చి బ్యాంక్ లో రుణ వాయిదాలు చెల్లిస్తున్నారని,ఇక అప్పులు ఇచ్చేవారుకూడా లేరని తెలిపారు. కనీసం ఆగస్టు నెలలో అయినా పెండింగ్ జీతాలు వస్తాయో? రావో? తెలియక తీవ్ర ఆందోళనలో ఉపాధ్యాయులు ఉండిపో వలసిన పరిస్థితి ఏర్పడడం దారుణమన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసులు, యస్.నాగేశ్వరి, జిల్లా కార్యదర్శి యస్.రవీంద్రరెడ్డి,కే.బలరాముడు మాట్లాడుతూ జీఓ 117 వల్ల ప్రాథమిక పాఠశాల వ్యవస్థ నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడిందని,ఉన్నత పాఠశాలల్లో ని ఉపాధ్యాయులు రోజుకి 8 పీరియడ్స్ బోధనతో తీవ్ర పనిభారం పెరిగిందన్నారు.వెంటనే జీఓ 117 రద్దుచేసి 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ

ను విరమించుకోవాలని తెలిపారు. విజిట్స్ పేరుతో ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇతర అధికారులు ఉపాధ్యాయు లను వేధిస్తూ ,చిన్న చిన్న కారణాలతో విజయవాడ కార్యాలయానికి రప్పించడం, సస్పెండ్ చేయడం,ఇంక్రిమెంట్లు కట్ చేయడం సరైనది కాదన్నారు.ఉపాధ్యాయుల పట్ల అధికారుల తీరుకు నిరసనగా, జీ.ఓ.నెంబర్ 117 రద్దు చేయాలని,ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ ను రద్దు చేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని,శాశ్వత ప్రాతిపదికన పదోన్నతలు ఇవ్వాలని,కామన్ సీనియారిటీ ఆధారంగా మండల విద్యాశాఖాధికారుల,డైట్ లెక్టరర్స్,జూనియర్ కాలేజి పదోన్నతలు ఇవ్వాలని,మునిసిపల్,ఎయిడెడ్,మోడల్ స్కూల్,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం మండలం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సి.శంకరనారా యణ, యస్.వాసుకుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శులు జగదీష్,సీనియర్ నాయకులు పి.క్రిష్ణమూర్తి,జె.నాగప్ప,సునితమ్మ, శ్రీనివాసులు, శివానంద,హేమంత కుమార్, చెన్నుడు,తిప్పన్న, హరిబాబు, శేఖర్,గోపి, ఈశ్వరయ్య,అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళ కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: కొత్త చెరువు మండలం వంగం పల్లిలో గ్యాస్ దుర్ఘటనలో గాయపడి మృతి చెందిన మహిళ కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు బయటాయించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, జయలక్ష్మి లు మాట్లాడుతూ గత ఏడు రోజులు క్రితం గ్యాస్ లీక్ అయి రాజేశ్వరి అనే మహిళ ఇండ్లు పూర్తి గ దెబ్బ తినడమే కాకుండా తీవ్ర గాయాలు కావడం తో కర్నూల్ ప్రభుత్వ వైద్య శాలకు తరలించడం జరిగిందన్నారు. ఆరు రోజులు చికిత్స అనంతరం నిన్నటి రోజు మృతి చెందడం జరిగిందన్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. గ్యాస్ వినియోగదారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు.సంఘటన జరిగిఏడు రోజులు గడుస్తున్నప్పటికి ఏ ఒక్క

అధికారి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం లో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. అనంతరం సివిల్ సప్లై అధికార్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయుకులు వెంకటనారాయణ, రమణ, మహిళ సంఘాల నాయకులు లక్ష్మి, లక్ష్మి దేవి, బాను,వంగం పల్లి గ్రామ ప్రజలు బాధితులు కుటంబ సభ్యులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకే డిమాండ్

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: ఆధునిక పోకడలకు అద్దంగా నిలుస్తున్న వ్యవసాయ విధానానికిచెల్లుచీటీతప్పదనిపిస్తున్నది,రసాయనాలు,ఎరువులను మోతాదుకంటే మించి ఉపయోగించి పండించిన పంటలకు రాబోయే రోజుల్లో గిరాకీ తగ్గే పరిస్థితులు కనిపిస్తాయని వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన రైతులు ను ఉద్దేశించి మాట్లాడుతూ పుడమితల్లికి చేవనిచ్చే ఎరువులను కాకుండా రసాయనిక ఎరువులను విపరీతంగా వాడి పండించిన పంటలతో రోగాలు తప్ప ఇంకేమీ రాదనేది నిపుణుల అభిప్రాయం. సేంద్రియ వ్యవసాయం అంటే ఎటువంటి రసాయనాలు, ఎరువులు, పురుగుల మందులు వాడకుండాప్రకృతి సిద్ధమైన ఎరువులు పశువుల పేడ, వేపపిండి, వేపనూనె, వర్మీకంపోస్టు వంటి పదార్థాలు వాడి పంటలు పండించడం. సేంద్రియ వ్యవసాయానికి ఎక్కడి నుంచో ఎరువులు కొనుగోలు చేసి తెచ్చుకోవడం కాకుండా రైతుకు అందుబాటులో ఉన్న పదార్థాలు, వస్తువులతోనే తయారు చేసుకోవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. సేంద్రియ పంట లను బ్రాండింగ్ చేసుకునే అవకాశం.....సేంద్రియ వ్యవసాయంలో మొదటి రెండు లేదా మూడు సంవత్సరాలు పంట దిగుబడి అంతగా లేకపోయినా నేల మొత్తం సేంద్రియంగా తయారైన తర్వాత మంచి నాణ్యమైన దిగుబడులు రావడం తథ్యం,సేంద్రియ వ్యవసాయం అనేది మండలంలో కొద్ది మంది రైతులు మాత్రమే సాగు చేస్తున్నారు. కొద్ది విస్తీర్ణంలో మాత్రమే ఈ సాగు చేయడంతో మెట్రో పాలిటన్ సిటీలు, చిన్న, పెద్ద పట్టణాల్లో సేంద్రియ పంటలకు డిమాండ్ పెరిగింది. సాధారణంగా పం డించే పంటల కంటే సేంద్రియ ఎరువులు వాడి పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. మెట్ట ప్రాంత రైతులు తమకున్న భూమిలో సేంద్రియ ఎరువులను సొంతంగా తయారు చేసుకొని సాంప్రదాయ వ్యవసాయానికి ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మెట్ట ప్రాంత రైతులు వారి సొంత అవసరాలు, మార్కెట్ అవసరాల దృష్ట్యా సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లినట్లయితే లాభదాయకంగా ఉంటుందని తెలిపారు సేంద్రియ వ్యవసాయం లో ము ఖ్యంగా పచ్చిరొట్ట పైరు సాగు, పశువుల పేడ, వర్మీ కంపోస్టు, వర్మీవాష్, వేపనూనె, వేప పిండి, ద్రవ జీవామృతం, ఘన జీవామృ తం, జీవన ఎరువుల వినియోగం తదితరాలు ఉంటాయి. వీటిని వినియోగించి సేంద్రియ వ్యవసాయాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకోవచ్చని తెలిపారు.

సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న వెనుజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి మహా సమాధిని వెనుజులా ఉపాధ్యక్షురాలు డెల్సిరోడ్రిగ్జ్ దర్శించుకున్నారు. శనివారం ప్రత్యేక విమానంలో ప్రశాంతి నిలయం కు చేరుకున్నారు.సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం వెనుజులా బృందం సభ్యులు సాయి కుల్వంత్ సభా మందిరంలో బాబా మహాసమాధిని వెనిజులా బృందం దర్శించుకున్నారు. అర గంట పాటు సత్యసాయి ధ్యాన మందిరం లో గడిపారు.సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేవడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాల పై సంతోషం వ్యక్తం చేశారు.ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. వెనిజులా ఉపాధ్యక్షురాలు గా ఉన్న ఆమె అధ్యక్షురాలు కానున్న నేపథ్యంలో సత్య సాయి బాబా మహా సమాధి దర్శనార్థం వచ్చినట్లు సమాచారం. అనంతరం తిరిగి సాయంత్రం వెనిజులా తిరిగి వెళ్లిపోయారు.

నూతన బోర్ లో పుష్కలంగా నీరు లభ్యం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులో తాగునీటి ఎదటి అధికంగా ఉన్నందున సంత మార్కెట్లో మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు శుక్రవారం రాత్రి నూతనంగా బోరును పంచాయితీ నిధులతో వేయించారు. ఈ బోరులో మూడు ఇంచులు నీరు పడడంతో తాగునీటి సమస్య గ్రామంలో తీరుతుందని వారు తెలిపారు. ఇప్పుడు దీనితో ఆ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యదర్శి గోపాల్, వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, ఎల్లప్ప, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

పుంగనూరు సంఘటనపై టీడీపీ నిరసన

విశాలాంధ్ర-పెనుకొండ: ఉమ్మడి చిత్తురు జీల్లా పుంగనూరు లో శుక్రవారం

చంద్రబాబు కాన్వాయ్ పై జరిగిన దాడికి నిరసనగ శ్రీ సత్యసాయిజిల్లా పెనుకొండలో తేదేపా రాష్ట్ర కార్య నిర్వాహకురాలు సవిత వెంకటేశ్వర్లు శనివారం అంబేత్కర్ సర్కిల్ లో నిరసన తెలిపారు. తేదేపా నాయకులు చెస్తున్న ఈ నిరసనను పోలీసులు భగ్నం చేసి వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకేళ్ళారు. అనంతరం సొంత పూచికత్తుతో వారిని విడుదల చేసారు. ఈ సందర్భంగ సవిత మీడియాతో మాట్లాడుతు వైసిపి ఏమి అభివృద్ధిచేసిందని,పెద్దరెడ్డి రాంచంద్రరెడ్డి ఎం సాధించాడో చూపించాలని,పులివెందులలో మా నాయకుడు చంద్రబాబు కు వచ్చిన స్పందన చూసి భయపడి పుంగనూరులో వైయస్ జగన్, ఈ పిరికిపంద చర్యలుచేయిస్తున్నాడని,అందుకే మేం ఒపెన్ ఛాలెంజ్ చేస్తున్నాం. వైనాట్ 175,వైనాట్ పులివెందుల అన్నారు వైసిపి నాయకులు పోలీసులు అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాల గొంతును నొక్కుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఏమి మాట్లాడినా కేసులు బనాయించడం ఇబ్బందులకు గురి చేయడం వైసిపి నైజాం గా మారిందని ప్రజాస్వామ్యంలో ఇటువంటి సంఘటనలు మంచిది కాదని కాలము ఒకే తీరుగా ఉండదని తెలిపారు.

పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులుగా గిర్రాజు రవి ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: భారతదేశంలోనే ధర్మవరం పట్టుచీరలకు ప్రసిద్ధిగాంచింది. ఇటీవల కొన్ని నెలలు కిందట ధర్మవరం పట్టు వ్యాపారస్తులపై విజయవాడకు చెందిన ఓ వ్యాపారి తీవ్రంగా దాడి చేస్తూ, అవమానపరిచారు. దీంతో పలు రాష్ట్రాలలో ఈ ఘటన పట్ల తీవ్రంగా నిరసనలు, సమ్మెలు జరిగాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవడానికి ఒక కమిటీ అవసరమని ధర్మవరం వ్యాపారస్తులు భావించారు. ఇందులో భాగంగానే ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తులు కొన్ని రోజులుగా చర్చలు కొనసాగించారు. అనంతరం శుక్రవారం రాత్రి ఎట్టకేలకు వ్యాపారస్తుల వద్ద చట్టపరేనా340 మంది ద్వారా సభ్యత్వాలను స్వీకరించారు. అనంతరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘమునకు అధ్యక్షులుగా గిర్రాజు రవి, చింత బాలకృష్ణ పోటీపడ్డారు. సభ్యత్వం గల వారి చేత ఓట్లు వేయించగా గిర్రాజు రవి కు 169 ఓట్లు రాగా, చింతా బాలకృష్ణ కు 148 ఓట్లు రావడం జరిగింది. దీంతో 21 ఓట్ల తేడాతో గిర్రాజు రవి విజేతగా నిలిచారు. అనంతరం అధ్యక్షులుగా అధికారిపూకంగా ప్రకటించడంతో తోటి వ్యాపారస్తులు గిర్రాజు రవిని అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం గిర్రాజు రవి మాట్లాడుతూ పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల అభివృద్ధి కొరకు తాను నిరంతరము కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్న వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో కమిటీని కూడా ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కన్నడ సీని నటుడు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఎమ్మెల్యేమాలగుండ్ల శంకర

నారాయణ ఇంటికి శనివారం విచ్చేసిన కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ వారి సినీ బృందం రొద్దం మండలం బొక్సంపల్లి గుట్టల లో బైరతి రణగలు కన్నడ సినిమా 13 రోజులు షూటింగ్ నిమిత్తము శివరాజ్ కుమార్ విచ్చేసారు. ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. శివరాజ్ కుమార్ ని అనేకమంది వైఎస్ఆర్సిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీరాములు, సోమందేపల్లి ఎంపీపీ వెంకటరత్నం, ఎంపీ.పి.చంద్రశేఖర్, నారాయణ రెడ్డి, మారుతిరెడ్డి రాజారెడ్డిబొక్సం పల్లి సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి , నరసింహ కొండల రాయుడు, తదితరులు కన్నడ సూపర్ స్టార్ రాజ్ కుమార్ ని కలసి మాట్లాడడం జరిగింది. రాజ్ కుమార్ ఎమ్మెల్యే ఇంట్లో టీ సేవించి తరలి వెళ్లారు.

చంద్రబాబుపై దాడులు దారుణం

విశాలాంధ్ర-ధర్మవరం : పుంగనూరు,అంగల్లులో చంద్రబాబు కాన్వా య్ పై దాడులు దారుణం అని శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పార్ల మెంట్ సోషల్ మీడ య కోఆర్డినేటర్ తోట వాసుదేవ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరి పేరుతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న యాత్ర శుక్రవారం చిత్తూరు జిల్లాలోని పుంగనూరుకు చేరుకున్న నేపథ్యంలో పుంగనూరులోకి చంద్రబాబు రాకూడదని వైసీపీ శ్రేణులు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి టిడిపి శ్రేణులపై దాడులు నిర్వహించడం దారుణమని తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. సత్య సాయి జిల్లా పర్యటన ముగించుకొని శ్రీ అన్నమయ్య జిల్లా, అంగళ్లు సెంటర్ వద్ద జరిగిన సంఘటన జరిగి కొన్ని గంటల వ్యవధిలోనే పుంగనూరు వద్ద సైతం ఇలాంటి తరహా ఘటన చోటు చేసుకోవడం, వాహనాలు దగ్ధం చేయడం వైసిపి నాయకుల అరాచక మేనని తెలిపారు.

నేడు శాంతి నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-ధర్మవరం: మణిపూర్‌లో జరుగుతున్న దారుణ మారణకాండ కు నిరసనగా ఆదివారం పట్టణంలోని పురవీధులలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు, శాంతి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ధర్మవరం యునైటెడ్ పాస్టర్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు.. షేక్ మోజస్, సుధాకర్ రెడ్డి, సాల్మన్, కమిటీ సలహాదారులు శ్యామ్యూల్, సుందర్ సింగ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మణిపూర్లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు అతి దారుణంగా ఉన్నాయని, ప్రభుత్వాలు ఇప్పటికైనా విచారణ చేపట్టి న్యాయం చేయాలని వారు తెలిపారు. అంతేకాకుండా మణిపూర్లో చర్చిలు కూల్చడం, గ్రామాలను తగలబెట్టడం, నరకోత జరపడం లాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. కావున క్రైస్తవ సోదరులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

టేక్ హోమ్ రేషన్ పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు ఇచ్చే వైయస్సార్ సంపూర్ణ పోషణ అనేది టేక్ హోమ్ రేషన్ ఎంతో ఉపయోగకరమని 25 వ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పార్థసారథి నగర్-2, ప్రియాంక నగర్ లోను అంగన్వాడీ కేంద్రాలలో కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ సంపూర్ణ పోషణ, టేక్ హోమ్ రేషన్ పంపిణీ నేడు గర్భవతులకు బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి కన్వీనర్ జయప్ప హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-లేపాక్షి: శుక్రవారం పుంగనూరులో జరిగిన చంద్రబాబు

పర్యటనలో ఉద్రిక్తత పై పెద్ద ఎత్తున నిరసన తెలుపాలనుకున్న లేపాక్షి టిడిపి కన్వీనర్ జయప్పను శనివారం ఉదయాన్నే హౌస్ అరెస్టు చేశారు. లేపాక్షి మండలంలో ఎలాంటి నిరసన కార్యక్రమాలకి అనుమతులు లేవని పోలీసులు తెలియజేశారు. అనంతరం జయప్ప మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు పై వైసీపీ నాయకులు రాళ్ళూరవడం పర్యటనని అడ్డుకోవడం పిరికిపందచర్యాన్ని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఈ ఎన్నికలు చివరివని భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వం కూల్లడం ఖాయమన్నారు. అరెస్టులతో ప్రశ్నించే ప్రతిపక్షం గొంతు నొక్కడం విడ్డూరమని విమర్శించారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని కస్తూరిబా స్కూల్

కాంపౌండ్ వద్ద ఉన్న డ్రైనేజీ తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్రైనేజీ సమస్య తీర్చి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ డిమాండ్ చేశారు. శనివారం కస్తూరిబా స్కూల్ వద్దనున్న డ్రైనేజీ ని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ అస్తవ్యస్త డ్రైనేజీ వలన దుర్వాసన తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా దోమల బెడదతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమతాయని విద్యార్థులు అనారోగ్య సమస్యలు పడకుండా వెంటనే అధికారులు డ్రైనేజీ లేకుండా మురుగు కాలువలను శుభ్రం చేసి స్కూల్ పరిసర ప్రాంతాలు డ్రైనేజీ లేకుండా చేయాలని తెలిపారు.